హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు : జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి

పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త: పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సిఆర్ నెం. 63.2022 అండర్ సెక్షన్ 302 ఐపిసి (హత్య నేరం)లో నిందితుడుఅయిన రాథోడ్ విలాస్ (25)కు వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయమూర్తి జీవితఖైదుతో పాటు రూ.1000 జరిమాన విధించినట్లు జిల్లా ఎస్‌పి ఎన్.కోటిరెడ్డి తెలిపారు. ఎస్‌పి కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..2022 సంవత్సరంలో పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాషపూర్‌తాండా నుంచి మే 2న నిందితుడు రాథోడ్ విలాస్ మృతురాలు అయిన రాథోడ్ మంగ్లి బాయిను రూ.50 ఇవ్వమని అడిగినందుకు, డబ్బులు ఇవ్వకపోవడంతోరాథోడ్ మంగ్లిబాయిని హత్యచేశాడని పిర్యాదు చేయగా, అప్పటి పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ కేసునమోదు చేశారు. తాండూరు డిఎస్‌పి శేఖర్‌గౌడ్ అధ్వర్యంలో ఇట్టి కేసు సిఐ రాంబాబు దర్యాప్తు చేసి కేసు వివరాలు కోర్టులో పొందుపరచగా వాదోపవాదాలు విన్న తరువాత ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ జడ్జ్‌కే.సుదర్శన్ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.1000 జరిమాన విధించినట్లు తెలిపారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడు టకు అదనపుసి పి జి.నారాయణ గౌడ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ,తాండూరు రూరల్ సిఐ రాంబాబు, ప్రస్తుత ఎస్ఐ కాశీనాథ్ సిడిఓ సాయిరామక్రిష్ణ, లైసోనింగ్ ఆఫిసర్ వీరన్న తదితరులు పాల్గొన్నట్లు ఎస్‌పి తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అవసరమైన మరమ్మతుల నివేదికలను అందజేయాలి

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

వర్షాల కారణంగా సంక్షేమ శాఖల వసతి గృహాల భవన స్థితిగతులను పరిశీలించిన అనంతరం అవసరమైన మరమ్మతులకు అంచనా నివేదికలను పంచాయతీ రాజ్ శాఖ ఈఈకు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ బిసి సంక్షేమ శాఖ వసతి గృహాలతో అవసరమైన విద్యుత్తు,తాగునీరు పారిశుధ్య ఇతర మరమ్మతు పనులను చేపట్టేందుకు అవసరమైన ఖర్చు అంచనాల నివేదికలను పంచాయతీరాజ్ ఈఈకు వెంటనే అందజేసి తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలన్నారు.గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా పాఠశాలలు,వసతి గృహాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రపరచాలని సూచించారు.విద్యార్థులకు మంచిభోజనం, స్వచ్ఛమైన తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.వర్షాల కారణంగా షార్ట్ సర్క్యూట్ల వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.వర్షాలు తగ్గుముఖం పట్టి అనుకూలమైన వాతావరణం ఉన్నందున హరిహారంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులందరూ సిద్ధ కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఎస్సీ స్టడి సర్కిల్ ద్వారా ముద్రించబడిన గ్రూప్ -2 స్టడీ మెటీరియల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మల్లేశం,గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్లతో కలిసి జిల్లా కలెక్టర్ స్టడీ మెటీరియల్ గ్రూప్ -2 స్టడీ మెటీరియల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.అనంతరం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి వివిధ సమస్యల పరిష్కరం కోసం 123 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిష్కరించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సిఎం లక్ష్యం

చీర్యాల గ్రామంలో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,జులై31,ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.సోమవారం నాగారం,దమ్మాయిగూడ,మండలంలోని వివిధ గ్రామాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరు అయిన కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ 249 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది.అనంతరం చీర్యాల గ్రామం మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోని 1.5 కిలో మీటర్ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శకంగా నిలిచారన్నారు.పేదల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.అందులో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామ లాగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లి భారాన్ని తగ్గిస్తున్నారన్నారు.ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకుని ప్రభుత్వం ఆండగా నిలిస్తుందన్నారు.ప్రతి పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుకగా 1 లక్ష 116 రూపాయలను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేయలేదన్నారు.కేవలం కేసీఆర్ సర్కార్ మాత్రమే అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కేసీఆర్ కిట్ మొదలకుని ఆడపిల్ల పెళ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నలాగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా నిలిచారన్నారు.ఈ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,మున్సిపల్ చైర్మన్‌లు కౌకుట్ల చంద్రారెడ్డి,వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్‌లు బండారి మల్లేష్‌యాదవ్,మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి,పిడిశెట్టి పెంటయ్య, తుంగ ధర్మేందర్,కౌన్సిలర్లు,ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు

ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులో జాప్యం

-రోడ్డెక్కిన అన్నదాతలు-సీఐతో వాగ్వాదం

-2 గంటల పాటు ఆందోళన-స్థంబించిన రవాణా వ్యవస్థ

రోడ్డుపై భైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

కొడంగల్,జూలై 31ప్రభాతవార్త

పంటపొలాలకు సాగునీరు అందించేందుకు ఉపయోగపడే ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతుల్లో జాప్యాన్ని నిరసిస్తు అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు.కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేరింగ్ కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సకాలంలో పంటలకు నీరు అందడం లేదని ఆగ్రహించిన రైతులు కొడంగల్ విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు గల తాండూర్-మహబుబ్‌నగర్ రోడ్డుపై కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌లతో భైఠాయించి సుమారు రెండు గంటల పాటు ఆందోళన చేపట్టారు.వివరాల్లోకి వెళితే..కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,దుద్యాల మండలాలకు సంభందించిన రైతులు పంటపొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతే మరమ్మత్తుల నిమిత్తం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేరింగ్ సెంటర్‌కు తీసుకురావడం జరుగుతుంది.ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తులో సిబ్బంది జాప్యం కారణంగా రోజుల తరబడి వేచిచూడడం జరుగుతుందని ఆయా మండలాల పరిధిలోని పలు గ్రామాల రైతులు ఆరోపించారు.రోజుల తరబడి వేచి ఉండడంతో వేలాది రూపాయల పెట్టుబడులతో సాగు చేస్తున్న పంటలకు సకాలంలో నీరు అందని పరిస్థితి నెలకొందని రైతులు ఆరోపించారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎలాంటి స్పందన లేదని రైతులు ఆ గ్రహించారు.అంతేగాక ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేరింగ్‌కు సంభందించి సంభందిత అధికారులే ట్రాన్స్‌ఫార్మర్‌ల తీసుకరా వాల్సి ఉన్నా అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.రోడ్డుపై రైతుల ఆందోళనతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి రవాణ వ్యవస్థ స్థంబించి పోయింది.విషయం తెలుసుకున్న సీఐ రాములు సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పె ప్రయత్నం చేశారు.నసెమిరా ఒప్పుకోవడంతో కొద్దిసేపు రైతులకు సీఐకి వాగ్వివాదం జరిగింది.ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తుల్లో జాప్యం కారణంగా రైతుల స్వచ్ఛందంగా ఆందోళన చేపడుతున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని రైతులు ప్రకటించారు.దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తు కేంద్రం సూపర్‌వైజర్ వెంకటయ్య అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. సిబ్బంది తక్కువగా ఉండడంతో మరమ్మత్తుల్లో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమని ఇదే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,అయినా ఇకముందు ఎలాంటి జాప్యం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు చేపట్టి రైతులకు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.ఆందోళన కార్యక్రమంలో ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

-టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు గణపురం సురధీర్

చేవెళ్ల, జూలై 31, ప్రభాతవార్త

సిపిఎస్ విధానంను రద్దు చేసి పాత పద్దతిలో పెన్షన్ విదానంను అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షుడు గణపురం సురదీర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చేవెళ్ల అర్డిఓ కార్యాలయం అధికారి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అద్యక్షుడు గణపురం సురదీర్ మాట్లాడుతూ ఉపాద్యాయులకు జిపిఎఫ్ ఖాతా అవకాశం కల్పించి, ఆర్థిక భద్రత కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమోనంబర్ 57 ఆధారంగా 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. 317 జీఓ ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాద్యాయులకు సొంత జిల్లాలకు వచ్చే అవకాశం కల్పించాలన్నారు. అర్హత గలిగిన ఎస్‌జిఓ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టేంట్‌లుగా స్కూల్‌అసిస్టేంట్‌లనను ఎంఇఓ, గజిటెడ్ ఉపాధ్యాయులుగా ప్రమోషన్ ఇచ్చి పాఠశాల విద్యను పటిష్టపరుచాలన్నారు. ఇహెచ్ఎస్ కార్డులను అన్ని అసుపత్రుల్లో అన్ని జబ్బులకు చిక్సిత్సకు ఉపమోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కెజిబివి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి పే స్కేల్‌ను వర్తింప చేయాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేసిన ఖాళీగా ఉన్న పిజిటి టిజిటి పోస్టులను వెంటనే భర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి లక్ష్మణ్, జిల్లాకోశాధికారి దూతక్రిష్ణా, చేవెళ్ల మండల అద్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి,కార్యదర్శి వెంకటేష్, శంకర్‌పల్లి అద్యక్షుడు జంగయ్య, కార్యదర్శి శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, రవీశంకర్, బస్వరాజ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల అర్డిఓ కార్యలయ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న టిపియుఎస్ జిల్లా అద్యక్షుడు గణపురం సురధీర్

ప్రజావాణిలో దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్రరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జులై31,ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ధరఖాస్తులపై సంబందిత శాఖల అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ విజయేంద్రరెడ్డి అన్నారు.సోమవారం శామీర్‌పేట జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన 63 ధరఖాస్తులను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతి ఒక్కరి ధరఖాస్తులపై సంబందిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు.ఆర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిన సంబందిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు విద్యార్థులతో వెళ్తున్న ఆటో బోల్తా

విద్యార్థులకు గాయాలు..ఆసుపత్రిలో చికిత్స

ఆటో బోల్తాపడిన సంఘటనలో గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

కొడంగల్, జులై 31 ప్రభాతవార్త:

పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటో బోల్తాపడిన సంఘటన సోమవారం కొడంగల్ పట్టణ శివారులో జరిగింది. వివరాల్లోకి వెళితే మున్సిపాలిటి పరిధిలోని బుల్కాపూర్ నుంచి కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు 18 మంది విద్యార్థులను తీసుకొని వస్తున్న ఆటో ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు విద్యార్థులను చికిత్స కోసం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో తెలిపారు. ఆటో బోల్తాపడిన సంఘటనలో డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని భావిస్తున్నారు.

కార్మికుల డిమాండ్లపై సర్కార్ నాన్చుడెందుకు..?

ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయు కార్యదర్శి సబిత

ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలకపోవడం శోచనీయమని సీఐటీయు, ఎఐటీయూసీ జిల్లా నేతలు సబిత, జయచంద్రలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 26వ రోజుకు చేరింది. కార్యాలయ ఆవరణలో మహిళా కార్మికులు సమస్యలు తీర్చాలని బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానం చేసి 9 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయలేదని, జీఓ నెం.60 ప్రకారం కీనసవేతనం రూ.19 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ గతంలో కార్మికులను పర్మమెంట్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి నిలబెట్టుకోలేదని, కార్మికులు మరణిస్తే కనీస ఎక్స్‌గ్రేషియా కూడా ప్రభుత్వం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా 4 కార్మిక కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల పొట్టలు కొడుతుందని, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిన ఘనత బిజెపి సర్కార్‌దే నని వారు విమర్శించారు.

సిడిపిఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

- కోతుల దాడిలో గాయపడిన అంగన్‌వాడీ టీచర్,ఆయాలకు న్యాయం చేయాలని డిమాండ్

- వినతి పత్రం తీసుకోవడానికి నిరాకరించిన సిడిపిఓ

- ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,సిఐటియు నాయకులపై దురుసుగా ప్రవర్తించిన వైనం

- పిడి ఆదేశాలతో వినతి పత్రాన్ని స్వీకరించిన సిడిపిఓ

- సెలవు రోజు విధులు నిర్వహించమన్న సిడిపిఓను తక్షణమే సస్పెండ్ చేయలని డిమాండ్

సిడిపిఓ కార్యాలయం ముందు ధర్న చేస్తున్న అంగన్వాడి టీచర్లు,సిఐటియు నాయకులు

ఇబ్రహీంపట్నం, జులై 31, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో సిడిపిఓ ఆదేశాల మెరకు ఆదివారం విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ భారతమ్మ,ఆయా తమార బేగంలపై కోతులు దాడి చేసిన ఘటన అందరికి తెలిసిందే.కాగా బాధితులకు అధికారులు ప్రథమ చికిత్స చేసి ఇంటికి పంపారు.వారి పరిస్థితి విషమంగా ఉండటంతో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అంగాన్వడి టీచర్లు మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం ఎదుట ధర్న నిర్వహించారు.బాధితులకు

కోతుల దాడిలో గాయపడ్డ అంగన్వాడి టీచర్ భారతమ్మ, ఆయా తమార బేగం

న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ...సిడిపిఓకు వినతీ పత్రాన్ని అందజేయడానికి ప్రయత్నించగా తీసుకోవడానికి నిరాకరిచడంతో వెంటనే సిఐటియు నాయకులు ఫోన్ ద్వార ఐసిడిఎస్ పిడిని సంప్రదించారు.దీంతో వెంటనే పిడి ఆదేశాలతో సిడిపిఓ తన కార్యాలయం నుండి బయటికి వచ్చి వినతీపత్రాన్ని స్వీకరించారు.వినతీ పత్రాన్ని ఇవ్వడానికి వచ్చిన సిఐటియు నాయకులు, అంగన్వాడి టీచర్లపై దురుసుగా ప్రవర్తించడంతో అంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సెలవు రోజు విధులు నిర్వ హించమన్న సిడిపిఓను తక్షణమే సస్పెండ్ చేయలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి,సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ మాట్లాడుతూ...సెలవు రోజు విధులు నిర్వహించమన్న సిడిపిఓను తక్షణమే సస్పెండ్ చేయలని అదే విధంగా కోతుల దాడిలో గాయపడ్డ భాదితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.స్పెషల్ టీం సర్వేకు వస్తుందని సెలవు రోజు అంగన్వాడి సెంటర్‌ని ఏవిదంగా తెరిపిస్తారని సిడిపిఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం ఘటన జరిగితే సాయంత్రం వరకు భాదితులవైపే చూడలేదని సాయత్రం 7:00గంటలకు వచ్చి ప్రథమ చికిత్స చేయించి వెంటనే ఇంటికి పంపించారని విమర్శించారు.బాధితుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంలో సిడిపిఓ కార్యాలయం ముందు భాదితులతో ధర్నా చేపడితే కనీసం పరామర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.భాదితలకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిచి రెండు నెలలు వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ యేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చందు నాయక్,అంగన్వాడి యూనియన్ నాయకులు బేబి,బాలమణి,వైదేవి,పద్మ, అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకే రహస్య సమావేశాలు

ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

-వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, జూలై31, ప్రభాతవార్త:

స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టతకు భంగం కల్గించే కుట్రలు చేస్తున్న వారిపై అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు మండల పరిషత్ వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి పార్టీ పెద్దలను కోరారు. రహస్య సమావేశాలతో బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు పాల్పడేవారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఓఫాంహౌజ్‌లో ఏర్పాటు చేసిన రహస్య సమావేశంలో ప్రస్తుత ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కు పార్టీ టికెట్ ఇస్తే వచ్చే ఎన్నికలలో ఓడిస్తాం అని తీర్మానించడంపై ఎమ్మెల్యే వర్గం ఘాటుగా స్పందించింది. సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వినర్ నిట్టనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి జక్కు అనంతరెడ్డి మాట్లాడుతూ... సొంత పార్టీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌పై విమర్శలు చేయడం, టికెట్ ఇస్తే సహకరించమని చెప్పడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా ఉండాలని, క్రమశిక్షణ గీతలను దాటి కొంతమంది వ్యక్తులు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కందుకూరు ఫాంహౌస్‌లో ఏర్పాటు చేసిన రహస్య సమావేశంలో పార్టీకి సంబంధంలేని వ్యక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారని, టికెట్ ఎవ్వరికీ కేటాయించినా పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వాళ్ళే నిజమైన కార్యకర్తలని అనంతరెడ్డి సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మరోసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ రేసులో ముందజలో ఉన్న జైపాల్ యాదవ్‌కు సర్వేలు అనుకూలంగా ఉండడం జీర్ణించుకోలేక పార్టీలోని కొందరు పెద్దలు అసమ్మతిరాగం వినిపిస్తున్నారని జక్కు అనంతరెడ్డి విమర్శించారు. వచ్చే ఎన్నికలలో జైపాల్‌యాదవ్ ఓటమే ధ్యేయంగా సమావేశాలు నిర్వహించి అభసుపాలయ్యారని, ప్రజాధరణ కల్గిన నేతగా నియోజకవర్గంలో జైపాల్‌యాదవ్ నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించే ఎంతటి వారైన వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని జక్కు అనంతరెడ్డి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపిటీసీ దోనాదుల కుమార్, గండికోట శంకర్, పరమేశ్, సయ్యద్ ఖలీల్, నిరంజన్, రమేశ్‌నాయక్, రూపం వెంకటేరెడ్డి, వడ్డె వెంకటేశ్, వంకేశ్వరం భీమయ్య, వడ్డెమోని శివకుమార్, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్, వస్పుల రంజిత్, అబ్బు,విక్రమ్, శివ, విజయ్,కార్తిక్, రమేశ్, అప్రోజ్ తదితరులు ఉన్నారు.

యూరియ కోసం రైతుల ఆందోళన

-సొసైటీ ముందు పోలీసుల బందోబస్తు నడుమ సరఫరా -ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వలు ఉన్న అధిక ధరలకు అమ్మకాలు !

పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త:

వర్షాకాలం ప్రారంభమై సుమారుగా నెల ఇరవై రోజులు కావస్తున్న సకాలంలో రైతులకు ఎరువులు దొరకడంలేదు.ఒక వైపు కంది,పత్తి,మొక్కజొన్న పంటలు వేసిన మరోవైపు వరినాట్లు జోరందుకున్నాయి. కాని ఇంతవరకు పంటలకు కావలసినంతా యూరియ సరఫరా కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియ కోసం రోజంతా పడిగాపులు కాసిన దొరకక రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘానికి 20 టన్నులు యూరియ వచ్చింది, దీంతో రైతులు సోమవారం సొసైటి ముందు బారులు తీరారు. ఒక వ్యక్తికి రెండు సంచులు మాత్రమే ఇవ్వడంతో రైతులు మండిపడుతున్నారు. పంటలకు కావలసిన యూరియ ఇవ్వాలని రైతులు ఆందోళన చేపట్టగాపోలీసుల బందోబస్తు నడుమ సరఫరా చేశారు. ఫర్టిలైజర్ దు

బీఆర్ఎస్ హయాంలోనే ప్రజారోగ్య భద్రత

మంగళపల్లి గ్రామంలో బాధితునికి చెక్కును అందజేస్తున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, జూలై31, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని మండల వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఛారిత్రాత్మకమైన సంక్షేమాభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, ఈపథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన గుమ్మల్ల సాయిరెడ్డి అనారోగ్యం బారినపడగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. దీంతో ఆర్థిక సహాయం కోరుతూ వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి ద్వారా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో ప్రభుత్వానికి ఆర్జీ పెట్టుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయిరెడ్డికి రూ.62500 మంజూరు చేసింది. సోమవారం మంగళపల్లి గ్రామంలో వైస్ఎంపీపీ జక్కుఅనంతరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సాయిరెడ్డికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గండికోట శంకర్, మాజీ ఉపసర్పంచ్ మురళీ, వెంకటేశ్, యాదయ్య, నరసింహ్మా, నర్సిరెడ్డి, వెంకటేశ్, తానయ్య, రాజేశ్, శివ, హర్షరెడ్డి తదితరులు ఉన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

రైతులతో మాట్లాడుతున్న ఆమనగల్లు ఏఓ అరుణకుమారి

ఆమనగల్లు, జూలై31, ప్రభాతవార్త:
ఆమనగల్లు మండలం విఠాయిపల్లి, చెన్నంపల్లి గ్రామాలలో స్థానిక ఏఓ అరుణకుమారి సోమవారం పర్యటించారు. ఈమధ్య కురిసిన వర్షాల నేపథ్యంలో అధికారి రైతులను కలిసి పలు సలహాలు సూచినలు అందజేశారు. అధిక వర్షాల మూలంగా పలు పంటలు పోషక లోపాలకు లోనైనాయని, వాటి నివారణకు తీసుకోవాలసిన చర్యలు, పిచికారి విధానాన్ని ఆమె రైతులకు సవివరంగా వివరించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి శివతేజ, రైతులు అనంతరెడ్డి, నారమోని హనుమంతు, శరణప్ప, గోపాల్, మంగ్య, జెల్లా పెద్దతయ్య తదితరులు ఉన్నారు.

యంనంపేట్‌లో బీరప్ప ఆలయంలో మంత్రి మల్లారెడ్డి పూజలు

యంనంపేట్‌లో బీరప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జూలై 31, ప్రభాతవార్త:
పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో బీరప్ప బోనాల సందర్భంగా ఆలయాన్ని సోమవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కురుమ సోదరుల ఆరాధ్యదైవం బీరప్ప స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, ఎస్. సాయిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గొంగళ్ల స్వామి కురుమ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, వెంకటస్వామి, నక్క మల్లేశ్, మీసాల రాజేశ్, కాకర్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం : ఎంపిపి

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్, తదితరులు.

షాద్‌నగర్, జూలై 31, (ప్రభాతవార్త) :
కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ మాజీ వార్డు సభ్యుడు పొగుల జంగయ్య గత రెండు నెలల క్రితం కేశంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో సోమవారం కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్యకు ఎంపీపీ రవీందర్ యాదవ్ రూ.2లక్షలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్ 20వేలు, వార్డు సభ్యుడు 20వేలు, గ్రామ సర్పంచి సావిత్రి బాలరాజు గౌడ్ 15వేలు, ఉప సర్పంచి రాంరెడ్డి 10వేలు, ఎంపీటీసీ యాదగిరి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ... పార్టీ మాజీ వార్డు సభ్యుడు పోగుల జంగయ్య అర్థంతరంగా మరణించడం చాలా బాధకరమైన విషయమని, మృతుని కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్,, కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్, పర్వత్‌రెడిన, నాయకులు గోష్క ఆంజనేయులు, నర్సింలు, దర్శన్, లాలమోని నర్సింహులు, పోగుల నర్సింలు,, చాకలి మల్లయ్య, సుదర్శన్, మల్లయ్య, అరవీంద్, కృష్ణయ్య, రంగయ్య, చంద్రయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 8వ తేదిన శంషాబాద్‌లో నిర్వహించే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఫోటో గ్రాఫర్ సంఘం మహాసభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

దేవాలయాలకు షెడ్లు, సిసి రోడ్ల నిర్మాణానికి హామీ

ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:
దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం రేకులషెడ్లు వేయించి అవసరమైన చోట్ల సీసీ రోడ్డు వేయిస్తామని సీఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డప్రసన్న వీరాంజనేయమల్లికార్జున స్వామి, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వరస్వామి, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని పోచమ్మ ఆలయాలను సోమవారం ఆయన సందర్శించి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈసందర్భంగా స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీలు శాలువాలతో భద్రారెడ్డిని సన్మానించారు. లింగాల కుంటలో సీసీ రోడ్డు, శివారెడ్డిగూడ ఆలయం ఆవరణలో, ఎన్ఎఫ్‌సీనగర్ పోచమ్మ గుడి గోడ నిర్మాణ పనులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చి త్వరలో పనులు చేపడుతామని చెప్పారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్.రమేశ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసిలు దీకొండ రఘు, మేకల నర్సింగ్‌రావు, జె.రమేశ్, డీపీసీ మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాష్, మాజీ

ఘట్‌కేసర్ లింగాలకుంటలో నాగలింగేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ భద్రారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి,బొక్క జంగారెడ్డి, విబి.వెంకట్ నారాయణ, గడిల రామచంద్రారెడ్డి, విమల, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ, నాయకులు బర్ల హరిశంకర్, కొంతం నర్సింహ్మారెడ్డి, బొంత సుధాకర్, యాదగిరిరావు, వరికుప్పల లింగస్వామి, బొక్క సుధాకర్‌రెడ్డి, శశికళ, సిరాజ్, సునీల్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి హరితహారం మొక్కల పంపిణీ

మొక్కలు పంపిణీ చేసు..న్న దృశ్యం

యాచారం, జూలై 31 ప్రభాతవార్త
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి హరితహారం మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలను ఇళ్ల పరిసరాల్లో నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, వార్డు సభ్యులు కొండూరు రామనాథం, ఓరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, గడ్డం దయాకర్, మేకం శంకర్, ఎండి హైమద్‌బేగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన నీటిని తాగాలి

ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కొప్పు సుకన్యభాష

యాచారం, జూలై 31 ప్రభాతవార్త
ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో మండలంలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌ల గురించి డీఈ మంజులను అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయంగా కురిసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో మంచి నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న ందున ప్రజలు శుద్ధి చేసిన నీటిని తాగాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలు జ్యోతి సస్పెన్షన్

శామీర్‌పేట్, జూలై 31, ప్రభాతవార్త:
శామీర్‌పేట్ మండల బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలు జ్యోతిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు శామీర్‌పేట్ మండల బిజెపి అధ్యక్షురాలు కైరి యాదగిరి సోమవారం తెలిపారు. బిజెపి నియమ, నిబంధనలను ఉల్లఘించి జ్యోతి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు పార్టీ సభ్యత్వం నుంచి సస్పెండ్ చేశామని పేర్కొన్నారు. పార్టీకి జ్యోతి వ్యవహారశైలీతో నష్టం జరుగుతుందని ఆమెపై క్రమశిక్షణచర్య తీసుకోవాలని పార్టీ నిర్ణయించడంతో తక్షణమే సస్పెన్షన్ అమలులోకి వస్తుందని యాదగిరి స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలను ఉల్లఘించే వారిపై తప్పక క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు.

విద్యార్థినులకు ఆర్టీసీ బస్‌పాస్‌ల పంపిణీ

విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేస్తున్న కౌన్సిలర్ శశికళ దేవేందర్

ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ఆధ్వర్యంలో 200 మందికి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులకు ఆమె బస్‌పాస్‌ల సర్వీస్‌చార్జ్ చెల్లించి అందజేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ శశికలతో పాటు నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనిత, టీచర్లు రమాదేవి, సునీత, ఉమ, ఆర్టీసీ విబిఓ, సీబీఓలు రాజబోయిన రాంచందర్‌యాదవ్, బసవయ్య, శ్రీనివాస్, నాగరాజు, సమ్మయ్య, రవి, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, జెట్టోజీ నాగభూషణంచారీ, దంతూరి గోపాల్‌గౌడ్, బర్ల రాధాకృష్ణ, శివరాత్రి సురేశ పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఘణాపూర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న వార్డుసభ్యులు

ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో జరుగుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను సోమవారం వార్డుసభ్యులు పరిశీలించారు. గ్రామంలోని శ్రీసీతారామాంజనేయసా స్వామి దేవాలయానికి వెంచర్ నుంచి ఉన్న మట్టిరోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా మారడంతో సీసీ రోడ్డు వేయాలని స్థానిక బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కోరగా సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి రోడ్డు వేయించారు. మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా నిధులు కేటాయించి గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈమేరకు ఘణాపూర్ వార్డుసభ్యులు వర్మ పవన్‌నాయక్, మందుల మయూరి, గుగులోత్ కాంతమ్మ, వేముల హేమంత్‌లు రోడ్డు పనులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనకూర్తి అర్జున్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు వేముల శరత్‌గౌడ్, మండల సంయుక్త కార్యదర్శి వేముల రాజు గౌడ్, నాయకులు మందుల మహేందర్, సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎగిరిశెట్టి

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎగిరిశెట్టి సత్యం

ఆమనగల్లు, జూలై31, ప్రభాతవార్త:
రాష్ట్ర ఎక్సైజ్ అండ్ క్రీడలశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ని సోమవారం బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు, శెట్టిపల్లి సర్పంచ్ గోదాదేవి భర్త ఎగిరిశెట్టి సత్యం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ సీనియర్ నేతలతో కలిసి సత్యం మంత్రి ఛాంబర్‌లో మంత్రిని కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా మండలంలో పార్టీ యూత్ బలోపేతం, గ్రామపంచాయతీ పాలనపై సత్యంను మంత్రి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏటా నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల టోర్నీ గురించి సత్యం మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో చల్లంపల్లి సర్పంచ్ పబ్బతి శ్రీను తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్న వారికి బిఎంఆర్ పౌండేషన్ సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న బిఎంఆర్ నాయకులు

దోమ.జూలై 31 ప్రభాతవార్త :
పేద ప్రజలను ఆదుకునేందుకు బిఎంఆర్ పౌండేషన్ ముందుకు వచ్చి నేనున్నాని భరోసా ఇస్తుంది.గ్రామములో మంచి పనులు చేసేవారికి ఏ పని అయినా సరే తమ వంతు సహాయం చేయాలని నిర్ణయించింది.సోమవారం నాడు దోమ మండల కేంద్రములో కోడిగంటి నర్సిములు మృతి చెందాడు.ఈ విషయంపై బిఎంఆర్ పౌండేషన్ చైర్మెన్, ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి సమాచారం అందించారు.దింతో ఆయన అందుబాటులో లేనందున ఆయన అనుచరులను పంపించి కుటుంబ సభ్యులను పరమార్శించి అంత్యక్రియలకు 5000 వేలు ఆర్థిక సహాయం అందించారు. దోమలో రెండు రోజుల క్రితం బుక్క పాతీమా మరణించడముతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 ఆర్థిక సహాయం అందించారు.వీరితోపాటు పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఇద్దరు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి అయిదువేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ రాజిరెడ్డి,మండల రైతుసంఘం అద్యక్షులు లక్ష్మయ్య,మండల పార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్,కోఆప్షన్ ఖాజాపాషా, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లయాదయ్య,రాఘవేందర్‌రెడ్డి,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై లాఠీ ఝుళిపించిన పోలీస్

జిల్లెడు చౌదరిగూడ, జులై 31,(ప్రభాతవార్త):
ఓ అమాయకపు వ్యక్తిపై పోలీసు కానిస్టేబుల్ తనదైన శైలిలో లాఠి జులిపించారు. వ్యక్తిని లాఠితో చితకబాదిన సంఘటన ఆలస్యంగ వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో మోహరం పర్వదినాన చోటు చేసుకుంది. ఇద్దరు వ్యక్తులు గర్షణ చేసుకుంటున్న సమయంలో పక్కనే ఉన్న కానిస్టేబుల్ తన వద్ద ఉన్న కర్రకు పని చెప్పాడు. వ్యక్తులు గర్షణ చేసుకునే సమయంలో వారిద్దరిని చెదరగొట్టి వుంటే బాగుండేదని, లాఠి చేసుకోవాల్సిన అవరం లేకపోయిందని స్థానికులు అంటున్నారు. కానిస్టేబుల్ వ్యక్తిని కర్రతో చితకబాదిన విడియో ప్రస్తుతం సోషల్ మిడియాలో హాల్‌చెల్ చేస్తుంది. ఈ విషయమై ఎన్ఐ సక్రంను వివరణ కోరగా మోహరం పండుగ రోజు మద్యం తాగి అల్లరి చేస్తు న్న వ్యక్తులను చెదరగొట్టే క్రమంలో కాసిస్టేబుల్ ఓ వ్యక్తిపై లాఠితో కొట్టినట్లు, ఉద్యే శపూర్వకంగ కొట్టలేదని పెర్కొన్నారు.

ఎన్‌హెచ్ఆర్‌ఏ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు

-అభాగ్యులకు సంస్థ సహకారం: వేణుమాధవ్

ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:
జాతీయ మానవ హక్కుల సంఘం, సామాజిక న్యాయ సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌హెచ్ఆర్‌ఏ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సగ్గు వేణుమాధవ్ తెలిపారు. ఘట్‌కేసర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల-సామాజిక న్యా యం సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలు నివసించే కాలనీల్లో వైద్య శిబిరాల నిర్వహణ,చలికాలంలో దుప్పట్ల పంపిణీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పం పిణీ, కుటుంబ కలహాలపై సలహాలతో పాటు మొక్కల పెంపకం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హైద రాబాద్ నగరంలో బిక్షాటన చేసే వారికి, పుట్‌పాత్‌పై నివసించే అనా ధలకు ప్రతివారం ఇకసారి భోజన ప్యాకెట్లు పంపిణీ చేయడం జరు గు తుందన్నారు. ఘట్‌కేసర్ పరసరాల్లో త్వరలో సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మద్దూరులో శాంతియుత ర్యాలీ

మద్దూరు, జూలై 31, ప్రభాతవార్త : మణిపూర్‌లో జరిగిన సంఘటన లకు నిరసనగా మండల కేంద్రంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. నాలుగు మండలాల క్రైస్తవ అధ్యక్షుడు ఇన్నా రెడ్డి, సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మణిపూర్‌లో రోడ్డుపై మహిళ లను అర్ధనగ్నంగా తిప్పుతూ వారిని అత్యాచారం చేసి చంపడం, చర్చీలు తగలబెట్టడం అక్కడి ప్రభుత్వాలకు కనపడటం లేదానని ప్రశ్నించారు.

వినియోగదారులకు సురక్షితమైన భద్రతను అందిస్తుంది

శామిర్‌పేట జూలై31,ప్రభాతవార్త : ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ ఒప్పో దాని రినో 10 సేల్ జూలై 27 అందుబాటు ధరతో ప్రత్యేక్ష ప్రసారం చేయబడిందని ప్రకటించింది.ఓప్పో ఈ స్టోర్స్ ఫ్లిప్ కార్ట్ ఇతర మెయిన్‌లైన్ రిటెయిట్ ఔట్‌లెట్స్‌లో అర్ధరాత్రి 12 నుంచి ఈ హ్యాండ్‌సెట్ అందుబాటులో ఉంది.ఈ ఫోన్‌లో వేగవంతమైన పనితీరుతో సుక్షితమైన భద్రతను వినియోగదారులకు అందిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించింది.

వర్షాకాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

విద్యార్థులు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సరిత

కీసర,జులై31,ప్రభాతవార్తః
వర్షాకాలంలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి సరిత సూచించారు.సోమవారం అంకిరెడ్డిపల్లి,కీసరగుట్ట గ్రామాలలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగంది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ విద్యార్థులకు కం క్వైటీస్ ఒకరి నుండి ఒకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సూర్యకాంతం,ఏఎన్ఎం రాణి,ఆశ వర్కర్ సాయిలత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రజలు హర్షం

మేడ్చల్, జులై 31. ప్రభాతవార్త ః
మేడ్చల్ మున్సిపాలిటిలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి స్వంత ఖర్చులతో చేపడుతున్న పనులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని తుమ్మ చెరువు కట్టపై మంత్రి మల్లారెడ్డి స్వంత ఖర్చులతో వేయిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను చైర్మన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ముందుకు సాగుతున్నారని తెలిపారు. మేడ్చల్‌లోని తుమ్మచెరువు కట్టపై వేస్తున్న సిసి రోడ్డుతో పట్టణ ప్రజలకు వివిద కాలనీలకు వెళ్లడానికి సులభతరం అవుతుందని అన్నారు. కాలనీతో జాతీయ రహదారిని చేరుకోవడానికి కూడ దూరం తగ్గి ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణం సాగించే వీలవుతుందన్నారు. స్వంత ఖర్చులతో రోడ్డు వేస్తున్న మంత్రి ప్రజల మనుస్సును దోచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహరెడ్డి, శ్రవణ్ కుమార్, మధూకర్ యాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జేఏసి అత్యవసర కార్యనిర్వహక సమావేశం

జేఏసి అత్యవసర కార్యనిర్వహక సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జులై31,ప్రభాతవార్తః
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్ ఆధ్యక్షతన సోమవారం అత్యవసర కార్యనిర్వహక కమిటీ సమావేశంను అంతాయిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగిందిద.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.9.2004 నుండి నియమితులైన ఉద్యోగులకు కంట్రీబ్యూటర్ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ కొనసాగిండచానికి టీఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ మార్గదర్శకాలతో మేడ్చల్ జిల్లాలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోమ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్,తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర కార్యవర్గ సభ్యులు పాలుబాయి ఈశ్వర్,శశికాంత్,ఉపాధ్యక్షులు రవిచంద్ర,ఆర్గనైసింగ్ సెక్రటరీ పద్మ,జాయింట్ సెక్రటరీ రజిని,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరుతాగి ఆరోగ్యంగా ఉండాలి

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :
స్వచ్ఛమైన నీరుతాగి ఆరోగ్యంగా ఉండాలని తిమ్మారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ మద్దూరి శకుంతలపాండు తెలిపారు. బాలవికాస్ వారి సహకారంతో గ్రామస్థుల ప్రోత్సాహంతో సోమవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో వాటల్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మంచినీరు తాగడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉండగలుగుతున్నామని, ఇలాంటి శుద్ధి చేసిన మంచినీరు గ్రామస్థులందరం బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ, గ్రామం తరపున ప్రతి ఇంటికి రూ.500 ఇచ్చి వాటర్ ప్లాంట్‌ను సమకూర్చుకున్నామన్నారు. అందరి తరపున బాలవికాస్ స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బాలవికాస్ ప్లాంట్ ఆర్గనైజర్ ప్రతాప్‌రెడ్డి, వినోద్, మాజీ సర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు సురేష్, పుష్

మంత్రి సబితారెడ్డిని కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తలకొండపల్లి జూలై31,ప్రభాతవార్త :

ఫీల్డ్ అసిసెంట్ల సమస్యల పరిష్కరించాలని పలువురు పేర్కొన్నారు. సోమవారం జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య ,ప్రధాన కార్యదర్శి రాజు,మండల అధ్యక్షుడు కాకి నరసింహ ,ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు వెంకటేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ల మంత్రి సబితాఇంద్రా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూలై31,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన తాటి చెన్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపుతూ ఫౌండేషన్ సభ్యుల ద్వారా మృత్యురాలు కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో టొటి రాములు, మల్లయ్య,లక్ష్మయ్య,యాదయ్య,బుచ్చయ్య,రమేష్,శ్రీను,మహేష్,సూర్య నారాయణ,గ్రామస్థులు పాల్గొన్నారు.

గర్విపల్లి గ్రామంలో పంటల పరిశీలన

తలకొండపల్లి జూలై31,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండలంలో పరిధిలోని గద్విపల్లి గ్రామంలో బండారు లక్ష్మయ్య,బండారు మహేష్,బండారు మల్లమ్మ,శ్రీపతిరావుల పంట పొలాలను వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మొక్క జోన్న,పత్తి,పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తలు చీడపీడల నివారణ చర్యలు సస్యరక్షణ చర్యలు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్,రైతులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

- ఎంపిపి, జెడ్పిటిసిలు జ్యోతి, జంగారెడ్డి

మాదాపురం గ్రామంలో పారిశుధ్యం పనులను పరిశీలించిన అధికారులు ప్రజాప్రతినిదులు

కందుకూరు, జులై 31, ప్రభాతవార్త:

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని దాని కోసం ప్రభుత్వాలు అందిస్తున్న సహకా రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జ్యోతిపాండు, జెడ్పి టిసి బొక్క జంగారెడ్డిలు పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో బాగంగా అమలు జరుగుతున్న కార్యక్రమాల పరిశీలనలో బాగంగా మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో స్తానిక సర్పంచ్ మంద సాయిలుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల నిర్మానాలు, తడిపొడి చెత్త చేకరణ, పల్లె ప్రగతి కార్యక్రమాలు వంటివి ప్రభుత్వం ఏర్పాటు చేసిన థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ప్రతినిదులతో కలిసి పరిశీలించారు. ప్రజలనుండి సానుకూలత రావడం సంతృత్పిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఅర్డి నేటర్ లోకేష్ కుమార్, ఎంపిడిఓ వెంకట్రాములు, డిఎల్‌పిఓ అమృత, ఎంపిఓ కళ్యాని, ఎంపిఓ రవీందర్‌రెడ్డి, ఎపిఎం కవిత, ఎపిఎం రవికుమార్, టిఎ గొవర్ధన్, మైసయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న చేవెళ్ల నియోజకవర్గం పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్ధేశ్వర్

శంకర్‌పల్లి, జూలై 31 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని చేవెళ్ల నియోజకవర్గం పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్ధేశ్వర్ పిలుపునిచ్చారు. మోకిల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. రోజు రోజుకి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరుగుతోందని, దీంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కంటగింపుగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, సత్యం, వెంకటేష్ ముదిరాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, జులై 31,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలం పీర్జాపూర్ గ్రామ పంచాయితీలోని మంగ్యనాయక్ తాండాకు చెందిన పాత్లవత్ మాన్‌సింగ్‌నాయక్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాన్‌సింగ్‌నాయకుటుంబబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగె మాన్‌సింగ్ అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు అందజేయాలని మండల నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాన్‌సింగ్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, రాజు, బాబు, ప్రశాంత్, కృష్ణ, అరుణ్, రవి, చందర్, తదితరులు పాల్గొన్నారు.

మాన్‌సింగ్ కుమారునికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చేవెళ్లలో నిర్వహించిన ఉద్యోగ మెళాకు విశేష స్పందన

-సుమారు 500 మంది నిరుద్యోగులు హాజరు
-నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యం
-తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్

చేవెళ్ల, జూలై 31, ప్రభాతవార్త

చేవెళ్ల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మెళాకు విశేష స్పందన లబించింది. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మెళాలో సుమారు 500మంది నిరుద్యోగులు ఇంటర్వులకు హాజరయ్యరు. నిరుద్యోగులకు ఉపాధిని కల్పించేందుకు ఉద్యోగ మెళాను నిర్వహించామని తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగం కలిండమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందన్నారు. సుమారు 20 కంపనీలు నిర్వహించిన ఇంటర్వుకు గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారని, ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పిండమే లక్ష్యంగా ముందుకు వెలుతున్నామన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పించేందుకు రంగారెడి జిల్లా డిఎసి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి మండల కేంద్రాల్లో ఇంటర్వులు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్వుకు హజరైన సుమారు 500 మంది నుంది 200 మంది నిరుద్యోగులను షార్ట్ లిస్ట్ తయారు చేశామని, 25మంది నిరుద్యోగులకు అక్కడిక్కడే అఫర్ లెటర్‌లను అందించామని డిఇఇటి జనరల్ మేనేజర్ జయశ్రీ, జిల్లా ఉపాధి కల్పిన అధికారి అశిష్‌కుమార్‌లు తెలిపారు. ఉద్యోగ మెళాను నిర్వహించేందుకు సహకరించిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం శ్రీకాంత్ ముదిరాజ్,శేఖర్‌లను అభినందించారు.మహేంద్రా ఫైనాన్స్,టాటా, ఇంటర్నేషనల్ షాపింగ్‌మాల్స్, పోకర్ణ ఇంజనీర్,మెడ్‌ప్లస్,డిల్లివేరి,అపోలో,బిపిఓ తదితర కంపనీల్లో ఖాళీల భర్తి కి ఇంటర్వులు తీసుకున్నారు.

చేవెళ్ళలో జాబ్‌మేళాలో నిరుద్యోగుల నుండి వివరాలను సేకరిస్తున్న తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ అధికారి అనిల్‌కుమార్

వర్షాలకు నష్టపొయిన రైతులకు పరిహారం అందించాలి

-ఎకరాకు 50 వేయిల రూపాయల చోప్పున ఆర్థిక సహాయం చేయాలి
-కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం

గుండాల గ్రామంలో వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల, జూలై 31, ప్రభాతవార్త

ఇటివల కురిసిన భారి వర్షాలకు పూర్తిగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ భారీ వర్షాలకు పంటను నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 50వేయిల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. అకాల వర్షాల వల్ల క్యారెట్, టమాటా, క్యాబెజీ, కాలీఫ్లవర్ తదితరల పంటలు పూర్తిగా నిటమునిగిపోయావని, ప్రభుత్వం రైతుబందు ఇచ్చి పంట నష్ట పరిహారం ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. సబ్సిడి విత్తనాలు లేవు, అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటి అద్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల ఎంపిటిసి గుండాల రాములు, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి,పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, నియోజవర్గ యూత్ కార్యదర్శి సుశాంత్, సోషల్ మిడియా కన్వీనర్ మాణిక్యం, బిసి సెల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్,చేవెళ్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు హరిశ్వర్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,వార్డు మెంబర్‌లు మల్లారెడ్డి, న్యాలట మాజీ సర్పంచ్ బాలయ్య ,చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాండు,సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ హనీఫ్, మిర్జాగూడ జనార్దర్, దామరిగిద్ద సంజీవ, తంగడ్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, మాణిక్యం, నయిముద్దీన్ ,చేవెళ్ల ఉప సర్పంచ్ గంగియాదయ్య, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు చాంద్‌పాషా, ముడిమ్యాల మజీ సర్పంచ్ ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి ధావల్‌గారి కర్ణాకర్‌రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి ఎర్రగోపాల్, ఉపాధ్యక్షుడు పాండుయాదవ్, ఉపాద్యక్షుడు మల్లేష్‌యాదవ్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఆనీఫ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కందుకూరలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల దృశ్యం

కందుకూరు మండలంలో..

కందుకూరు, జులై 31, ప్రభాతవార్త: హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన పాలకులు వారిని వత్తిడులకు గురిచేస్తు బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమని భాద్యతరాహిత్యమని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రాంచందర్ పేర్కొన్నారు. హక్కుల సాదనకోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె 25 వ రోజుకు చేరింది. పంచాయతీ కార్మికుల పైన సర్పం చ్‌లు, అధికారుల చేస్తున్న వత్తిడులను నిరసిస్తు సిఐటియు కార్యదర్శి బుట్టి బాలరాజ్ ఆద్వర్యంలో పంచాయతీ కార్మికులు ఎంపిడిఓ కార్యాలయం ఎదు ట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు మద్దతుగా సంఘీభావం ప్రకటించిన రాంచందర్ మాట్లాడుతూ.. గ్రామాలలో పంచాయతీ కార్మికులు ప్రాణాలను పనంగా పెట్టి ప్రజారోగ్య పరిరక్షనకై నిరంతరం పనిచేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కుమార్, శేఖర్, నర్సింహ్మ, బాలరాజ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.ఫోటో

మెయినాబాద్ మండలంలో..

మొయినాబాద్, జూలై 31 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని బిఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ముందు సోమవారం చేవెళ్ల నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షుడు చందు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, చేవెళ్ల ఇన్‌చార్జిలు అబ్రహం లింకన్, రాజా మహేంద్ర వర్మ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు కె.శ్రీశైలం, జిఎస్ జామ చంద్రం, కె.సుధాకర్, మొక్రం కుమార్, అనంతరాములు, జీనుగుంట కాశీవిశ్వనాథ్, సంగం విజయకుమార్, ఆర్య నవాబ్ పేట్, చేవెళ్ల, మొయినాబాద్ మండల బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు పునర్జన్మనిచ్చిన జడ్పివైస్ చైర్మన్

-క్షతగాత్రుని పరామర్శించిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ జూలై31,ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయస్థితిలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తను అత్యవసరమయంలో ఆసుపత్రిలో చేర్చి పునర్జన్మనిచ్చిన రంగారెడ్డి జిల్లా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌ను నందిగామ గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు.నందిగామ గ్రామానికి చెందిన ఉమ్మెంతాల రమేష్ తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా మేకగూడ శివారులో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైయ్యాడు.సమాచారం తెలిసిన రంగారెడ్డి జిల్లా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ హుటాహుటిన ప్రమాదస్థలానికి చేరుకొని రక్తపు మడుగులో పడి ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలను తన వాహనంలో ఎక్కించుకోని కోత్తూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యచికిత్స అందించి ప్రాణాలు కాపాడారు.బీఆర్ఎస్ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి సోమవారం క్షతగాత్రుని పరామర్శించి ధైర్యం చెప్పారు.పూర్తిగా కొలుకునే వరకు అండగా ఉంటామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుప్పుడు నర్సింహ్మ, మాజీ ఉప సర్పంచ్ చింపోటి కృష్ణ గౌడ్,శివ్వగల్ల రమేష్,ఎర్రగారి నరేష్,ఉన్నారు.

గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలి

-ఏడవ వార్డులో పనులు పరిశీలించిన సర్పంచ్

నందిగామలోని ఏడవ వార్డులో రోడ్డు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామ జూలై31,ప్రభాతవార్త :

దేశాభివృద్ధికి గ్రామాలు పట్టుగొమ్మలని,మహాత్ముడు కళలు గన్న గ్రామస్వరాజ్యం సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నందిగామ గ్రామంలోని ఎడవ వార్డులో జరుగుతున్న రోడ్డు పనులను సర్పంచ్ పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.వర్షాకాలం అయినందువల్ల సిజనల్ వ్యాధులు ప్రబలే అస్కారమున్నందున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

నేడు మండలానికి విచ్చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, జూలై 31 ప్రభాతవార్త

ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నేడు యాచారం మండలానికి విచ్చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మసు క నర్సింహా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటిస్తారని ఆయన తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతుబీమా దరఖాస్తు చేసుకోవాలి

రైతుబీమా దరఖాస్తులు తీసుకుంటున్న ఏఈవో రాఘవేందర్

షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :

కొత్తగా పట్టాదార్ పాసుబుక్ వచ్చిన వారు రైతుబీమాను చేయించుకోవాలని ఏఈవో రాఘవేందర్ తెలిపారు. సోమవారం హైతాబాద్ రైతు వేధిక వద్ద రైతులకు రైతుబీమా దరఖాస్తులను తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతుబీమా దరఖాస్తు చేయించుకునే వారు చివరి తేది ఆగస్టు 5వరకు ఉందన్నారు. జూన్ 18,2023లోపు రిజిస్ట్రేషన్ అయిన పట్టాదార్లు రైతుబీమా వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18సంవత్సరాల నుండి 59సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. ఇందుకుగాను పట్టాదార్ పాసుబుక్, ఆధార్, నామినీ, దరఖాస్తు ఫారం జిరాక్స్ తీసుకుని రావాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కల్గి ఉండాలి

నగదును అందజేస్తున్న ఉపసర్పంచ్

షాబాద్, జూలై 31, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు సేవాభావం కల్గి ఉండాలని రేగడిదోస్వాడ సర్పంచ్ రాములు తెలిపారు. మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో శివాలయం దేవాలయ నిర్మాణానికి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రూ.51వేలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సేవాభావం కల్గి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామస్థులు రమేష్, మాధవరెడ్డి, గుండాల విహాన్ ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం,జులై 31, ప్రభాతవార్త: ఆధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయాంజాల్ ప్రదాన కూడలిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆపస్మారక స్థితిలో ఉన్నాడు.దీన్ని గమనించిన ఆదిభట్ల పోలీసులు వెంటనే 108కి సంప్రదించి చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఆ వ్యక్తి సుమారు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటాడని గుర్తించారు.చికిత్స పోందుతూ సోమవారం మృతి చెందాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిభట్ల సిఐ రవికుమార్ తెలిపారు.

అవురుపల్లి అభివృద్ధికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడ్గుల,జూలై30,ప్రభాతవార్త:-

అవురుపల్లి గ్రామా అభివృద్ధికి పెద్దపీట వేసి అభివృద్ధికి కృషి చేస్తానాని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని అవురుపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు.అవురుపల్లిలోని నూతనంగా నిర్మించిన వైకుంఠ దామంను ప్రారంభించారు.అనంతరం పల్లెదావఖానకు భూమిపూజ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 60 ఏళ్ల నుండి చేయాలేని ఎన్నో అభివృద్ధి పనులను సియం కెసిఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదేళ్లలో చేపట్టినట్లు తెలిపారు.అవురుపల్లి అభివృద్ధికి 10లక్షలు అండర్ డ్రైనేజి నిర్మాణరాకి మంజూరు చేసినట్లు తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి 10 లక్షలు,గ్రామంలో ఉన్న బావి పూర్చడానికి 3లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.పార్టీలో కొందరు నాయకులు రహస్య సమావేశాలు నిర్వహించుకున్న ముఖ్యమంత్రి ఆశీర్వాదం తనకే ఉందన్నారు .తొందరులోనే అందరం కలసి మాట్లాడుకుటామన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్‌జీ, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ వెంకటేశ్వరావు,నాయకులు విజయభాస్కర్‌రావ్, లాలయ్యగౌడ్,యాదయ్య,ఉప సర్పంచ్ రాంచెంద్రయ్య,డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్,రైతుసమన్వయ కమిటి జిల్లా నాయకులు కృష్ణరెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యులు పగడాల రవితేజ,బ్రహ్మంగౌడ్, యాదిరెడ్డి, విష్ణు,మహేష్,తోలు తిర్పతయ్య,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

తలకొండపల్లి జూలై31,ప్రభాతవార్త :

సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ప్రశాంతికి మంజూరైన 3లక్షల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...ఎంతోమంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆదుకుంటున్నాయన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా సిఎం సహాయనిధి చెక్కులను ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా అందజేసి ఆదుకుంటున్నట్లు ఆయన చెప్పుకోచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య,కృష్ణయ్య,మచందర్,రాజు,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆధైర్యపడొద్దు అండగా ఉంటాం

-జింకల అంజయ్యను పరామర్శించిన వీర్లపల్లి

రంగాపూర్‌లో అంజయ్య యాదవ్‌ను పరామర్శిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్,తదితరులు

నందిగామ జూలై31,ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదానికి గురై నాలుగేళ్లుగా అనారోగ్యం భారిన పడి మంచం పట్టిన రంగాపూర్ గ్రామానికి చెందిన జింకల అంజయ్య యాదవ్‌ను సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పరామర్శించారు.వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న అంజయ్య యాదవ్ నాలుగేళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు.గత కొన్నెళ్లుగా దుర్భర జీవితం అనుభవిస్తున్న అంజయ్య యాదవ్ దుస్థితిని తెలుసుకున్న వీర్లపల్లి రంగాపూర్ అంజయ్య యాదవ్ స్వగ్నహానికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదారి,అంజయ్యకు ధైర్యం నూరిపోశారు.ఆధైర్యపడోద్దు అండగా ఉంటామని బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీర్లపల్లి వెంట ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,దేవల్లే కుమార్ స్వామి గౌడ్,కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్,నాయకులు జింకల నాగేందర్,జింకల జంగయ్య,శివ్వల చంద్రయ్య డైరెక్టర్ రూప్‌సింగ్ ,కిషన్ పాలకొండ జనార్ధ

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణకు దరఖాస్తులు ఆహ్వానం

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటింటా ఎన్నోవేటర్ అనే గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన ఆవిష్కరణల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీసే ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసీ) వారు జిల్లాలో అన్ని రంగాలలోని ప్రజల నుండి వాట్సప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని గ్రామాలలో ,పట్టణాలలో ఉండే అన్ని రంగాలు,వర్గాల నుండి ఆవిష్కరణలు ఆహ్వానించబడుతున్నట్లు అంటే గ్రామీణ ఆవిష్కరణలు,విద్యార్థుల ఆవిష్కరణ,ప్రారంభ ఆవిష్కరణలు,సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమంలో ఆవిష్కరణలు మొదలైనవి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణ వివరాలు తెలుపాలని అన్నారు.ఆవిష్కర్త పేరు వయస్సు ఫోటో,వృత్తి,గ్రామం,మండల,జిల్లా,ఆవిష్కరణ పేరు,ఆవిష్కర గురించి 6 వాక్యాలు ,ఆవిష్కరణకు సంబంధించిన 4 ఫోటోలు,ఆవిష్కరణకు సంబంధించిన 2 నిమిషాల వీడియోను 9100678543 అనే నంబరుకు వాట్సాప్ ద్వారా వచ్చే ఆగస్టు 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎంపిక అయిన ఆవిష్కరణలను జిల్లాలో ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాటిని ప్రదర్శించే అవకాశం ఉంటుందని ఆవిష్కర్తలకు సర్టిఫికేట్ల ప్రధానంతో పాటు టిఎస్ఐసీ టీం ద్వారా ఉత్తమ ఆవిష్కరణలకు సాంకేతిక సహకారం కూడా అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి,డిస్ట్రిక్ మేనేజర్ మహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మహిళలు రక్షణ కల్పించాలి

-మహిళలను నగ్నంగా ఊరేగించిన నిందితులను శిక్షించాలి
-ఫాస్టర్స్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎంఎం సామ్యూల్

మణిపూర్‌లో దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న క్రైస్తవులు

చేవెళ్ల, జూలై 31, ప్రభాతవార్త

మణిపూర్‌లో మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని చేవెళ్ల నియోజవర్గ ఫాస్టర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఎంఎం సామ్యూల్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో నియోజకవర్గంలోని ఫాస్టర్‌ల బృందం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ తీశారు. చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వెసి, వినతి పత్రం అందజేశారు. అనంతరం చేవెళ్ల అర్డిఓ కార్యాలయ అధికారి శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల నియోజవర్గ ఫాస్టర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎంఎం సామ్యూల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన మహిళలపై దాడులు మాత్రం అగడం లేదని, మహిళలకు రక్షణ కల్పించని ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.బిజెపి ప్రభుత్వం హయంలో దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలో, రాష్ట్రాలల్లో మహిళలపై దాడులు జరుగుతున్న ఎందుకు స్పందించడంలేదన్నారు.రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోతే ఏలా అన్నారు.మణిపూర్‌లో క్రైస్తవులు, ప్రర్థన మందిరాలపై దాడులు జరుగుతున్న చట్టపరంగా చర్యలు తీసుకోవడంలేదన్నారు. మణిపూర్‌లో గత మూడు నెలలుగా దాడులు జరుగుతున్న ప్రభుత్వానికి మాత్రం చిమకుట్టినట్లు కూడ జరుగడంలేదన్నారు.భరతమాత ముద్దు బిడ్డలను పట్టపగలు వేయిలాది మంది చూస్తుండగా నగ్నంగా ఊరేగించి వారిపై సాముహికంగా, రాక్షసంగా హత్యచారానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ పాస్టర్స్ సంఘం అధ్యక్షుడు హబ్రహం, ఉపాధ్యక్షుడు దానియల్, సహాయ కార్యదర్శి జేమ్స్, ట్రేజరర్ పురుషోత్తం, చీఫ్ సలహదారుడు సంజీవరావు, జి.సామ్యూల్,లంగం, వి.దానియల్ నియోజకవర్గంలోని ఫాస్టర్స తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ రత్నంకు ఘనంగా వీడ్కోలు

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

వికారాబాద్ జిల్లా నుండి జయశంకర్ భూపాలపల్లి (మల్టీజోన్1) కి బదిలీపైన వెళ్తున్నా ఆర్ఐ రత్నంను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అధికారులకు బదిలీలు సర్వసధారణం,ఎక్కడికి వెళ్లిన పోలీస్ అధికారులు తమ కర్తవ్యాన్ని నిర్వార్తించుతూ ప్రజల చేత గుర్తింపు పొందాలని జిల్లా నుండి బదిలీపైన వెళ్తున్నా రత్నం ఆయురారోగ్యాలతో ,ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండి,పోలీస్ అధికారులు సిబ్బందితో కూడా కలిసిమెలిసి ఉండి విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.రత్నంను జిల్లా ఎస్పీ,అదనపు ఎస్పీ శాలువా కప్పి, మేమెంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు,ఆర్ డిఎస్పీ వీరేశం,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు,పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రమీల ఎస్ఐలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

తాండూరు టౌన్ జూలై31,ప్రభాతవార్త :

గత దశాబ్దా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సహకరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం -తపస్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కార్యక్రమాన్ని ప్రకటించిందని అందులో భాగాంగా సోమవారం తాండూరు ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...గత 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రమోషన్లు లేవని,గత ఐదు సంవత్సరాలుగా బదిలీలు జరగటం లేదని తద్వారా ఉపాధ్యాయులు నిరాశలో ఉన్నారని కాబట్టి వెంటనే బదిలీలు,పదోన్నతులు చేపట్టాలని వారు కోరారు.అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం మాట్లాడుతూ... పాఠశాలలకు ఒక వాచ్‌మెన్,స్కావెంజర్లను వెంటనే నియమించాలని,మన ఊరు-మనబడి కార్యక్రమంలో విలువైన వస్తువులు పాఠశాలలకు ప్రభుత్వం అందించిందని వాటిని కాపాడుకోవడానికి తగిన భద్రత లేదని అందుకోసం వెంటనే వాచ్‌మెన్ స్కావెంజర్లు నియామకం చేసి ఉద్యోగస్తులు నష్టపోకుండా ఐఆర్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.గత కొన్ని సంవత్సరాలుగా ఊరిస్తున్న పండిట్,పీఈటి అప్ గ్రెడెషన్స్,మోడల్ స్కూల్ ,కేజిబివి ఉపాధ్యాయుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ జి.బస్వరాజు,తాండూరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం,తాండూర్,పేద్దెముల్ మండలాల అధ్యక్షుడు శ్రీనివాస్, రాజేశ్,యాలాల మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,మండల బాధ్యులు భరత్,శ్రీనివాస్,సిద్రామేశ్వర్,పాల్గొన్నారు.

మినీ ఫంక్షన్ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు

మంజూరు ఇచ్చిన ఉత్తర్వుల నకలును చూపిస్తున్న బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్ తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, జూలై 31, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని అసంపూర్తిగా నిలిచిపోయిన మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ నుండి మంజూరు చేసినట్లు ఆపార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్ సోమవారం తెలిపారు. అంకుశాపూర్ ఎస్సీ కాలనీలో నిర్మించతలపెట్టిన మినీ ఫంక్షన్ హాల్ గత రెండు సంవత్సరాలుగా నిధులు లేక ఫంక్షన్ హాల్ నిర్మాణం మధ్యలోనే అసంపూర్తిగి నిలిచిపోయ్యింది. ఇటీవల గ్రామానికి విచ్చేసిన మంత్రి మల్లారెడ్డికి స్థానికులు ఈ విషయమై మంత్రికి వివరించారు. దీంతో స్పందించిన మంత్రి ఫంక్షన్ హాలు నిర్మాణానికి అయ్యే నిధులు దాదాపు 20 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. తాము అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి మల్లారెడ్డి, సహకరించిన సర్పంచ్ జలజ, ఉప సర్పంచ్ బాలమణికి స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కిచ్చిగారి గణేశ్, మహిపాల్, సిహెచ్. స్వామి, సంజీవ తదితరులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

మర్పల్లి జూలై 31ప్రభాతవార్త :

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మర్పల్లి మండలంలోని బుచన్‌పల్లి గ్రామంలో చోటు చెసుకుంది.బుచన్ పల్లి గ్రామానికి చెందిన రాజి రెడ్డి సోమావారం నాడు ఉదయం పొలం పనులనిమిత్తం తమ పోలానికి వెల్లి పత్తికి మందు కోట్టాడానికి నిళ్ళు తిసుకురాడానికి వెల్లి కాళ్లు జారి పక్కనే ఉన్న విద్యుత్ స్థాంభం సాపోర్ట్ వైరు పై పడాడంతో విధ్యత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ మెరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మర్పల్లి ఎస్ఐ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే సీట్ ఎస్టీలకు కేటాయించాలి : గిరిజన ప్రజాప్రతినిధులు

విలేఖరుల సమావేశంలో గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్,జులై 31 ప్రభాతవార్త :

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎస్టీకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కానుకగా ఇస్తామని కల్వకుర్తి నియోజకవర్గం గిరిజన ప్రజాప్రతినిధులు తెలిపారు. సోమవారం కడ్తాల మండల కేంద్రంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్ నివాసంలో తాలూకాస్థాయి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో మొత్తం 212 గిరిజన తండాలు ఉన్నాయని సుమారు 50 వేట ఓటు బ్యాంకు కలిగి ఉన్నారని తెలిపారు. దానితోపాటు నియోజకవర్గంలో ముగ్గురు ఎంపిపిలు, ఇద్దరు జడ్పీటిసిలు, ఇద్దరు వైస్ ఎంపిపిలు, 60 పై చిలుకు సర్పంచ్‌లు, 15 మంది ఎంపిటిసిలు, ఆరుగులు మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారని తెలిపారు. ఇంత జనాభా కలిగి ఉన్న తమకు పై స్థాయి పదవులు ఏవి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీసుకున్నటువంటి ఏ నిర్ణయానికి అయినా గిరిజన ప్రజా ప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కానీ కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గానికి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖ్‌రావు వివిధ హోదాలతో పాటు చట్టసభల్లో ఉన్నత పదవులు ఇచ్చి వారికి న్యాయం చేశారని అన్నారు. ఓసి సామాజిక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి నారాయణరెడ్డికి స్థానిక సంస్థల నుండి రెండుసార్లు ఎమ్మెల్సీగా ఇవ్వడం జరిగిందని, అదే సామాజిక వర్గం నుండి వాణిదేవికి ఎమ్మెల్సీగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే బిసి సామాజిక వర్గం నుండి జనరల్ స్థానంలో కల్వకుర్తి నుండి గుర్క జైపాల్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడం జరిగిందని, అదే సామాజిక వర్గంలో బాలాజీసింగ్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా వైస్ ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గం నుండి పి. రాములుకు పార్లమెంట్ స్థానం ఇవ్వడం జరిగిందని, అదే ఎస్సీ సామాజిక వర్గం నుండి గోరటి వెంకన్నకు ఎమ్మెల్సీ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు అన్ని పదవులు అనుభవిస్తూ సొంత పార్టీలోనే వర్గాలుగా చీలిపోయి పార్టీ నిర్ణయాన్ని కెసిఆర్ నిర్ణయాన్ని తుంగల్లో తొక్కి నియోజకవర్గంలో పార్టీని బలహీనపరుస్తున్నారని బాధపడ్డారు. నీతి నిజాయితీగా పని చేస్తున్న గిరిజన నాయకులను, కార్యకర్తలను గుర్తించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గిరిజనులకు సీట్లు కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కెసిఆర్‌కు కానుకగా ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఏకతాటిపై ఉన్న లంబాడ సోదరులను గుర్తించి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చట్ట సభల్లో అవకాశం కల్పించాలని వారు కోరారు. ఆ దిశగా నిర్ణయం తీసుకోని ఎడల అందరు కలిసి స్వతంత్రంగా అభ్యర్థిని నిలబెట్టి పోటీ చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఆమన్‌గల్ జడ్పీటిసి అనురాధ పత్యనాయక్, వెల్దండ ఎపిపి విజయ జైపాల్ నాయక్, వైస్ ఎంపిపి శాంతి గోపాల్‌నాయక్, శంకర్ నాయక్, సర్పంచ్ సోనా శ్రీను నాయక్, కమ్లి బిచ్చా నాయక్,ఎంపిటిసిలు లచ్చిరాంనాయక్, ప్రియా రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్యనాయక్,రమేష్‌నాయక్,చందునాయక్,పాండునాయక్,సక్రునాయక్ పాల్గొన్నారు.

చేవెళ్లలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణం

-రూ 40 లక్షలు విరాళం ఇచ్చిన దాత కవాడి తిరుపతిరెడ్డి
-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

టిటిడి బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డికి 80 లక్షల రూపాయల డిడిని విరాళంగా అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూలై 31, ప్రభాతవార్త

చేవెళ్ళ మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించే టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి చేవెళ్ల కు చేందిన కవాడి తిరుపతిరెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డిలు 40 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. 40 లక్షల విరాళంగా అందజేసిన డిడిని టిటిడి బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డికి అందజేశారు. స్థానికులు 40 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు రావడంతోనే చేవెళ్ల లో టిటిడి కళ్యాణ మండపం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య తెలిపారు.చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అవరణలోని స్థలంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి శంఖు స్థాపన చేస్తామన్నారు.అలాగే నవాబ్‌పెట్ మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండలం ఏర్పాటుకు చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య అధ్వర్యంలో 40 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. చేవెళ్ల, నవాబ్‌పేట్ మండల కేంద్రాల్లో టిటిడి కళ్యాణ మండపాల ఏర్పాటుకు విరాళంగా 80 లక్షల రూపాయలను అందించినందుకు దాతలు కవాడి తిరుపతిరెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డిలను టిటిడి బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, దాతలు కవాడి తిరుపతిరెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డి, ఏన్కేపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఛలో పాలమూర్‌కు తరలిన బిజెపి నాయకులు

చలో పాలమూర్‌కు తరలివెళ్తున్న బీజేపీ నాయకులు

దౌల్తాబాద్, జులై 31 ప్రభాతవార్తః

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సోమవారం పాలమూర్‌లో పర్యటన సందర్భంగా దౌల్తాబాద్ మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షుడు సతీశ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో రాబోయే ఎ న్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అశోక్, మోహన్‌రెడ్డి, బుగ్గప్ప, సత్యప్ప, వెంకట్, సురేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపటి నుంచి అడ్మిషన్‌లు

ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ తదితరులు

దౌల్తాబాద్, జులై 31 ప్రభాతవార్తః

దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నుంచి అడ్మిషన్‌లు ప్రారంభం కానున్నట్లు ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి, సర్పంచ్ శిరీష రమేశ్, నరోత్తంరెడ్డి తదితరులు తెలిపారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్‌ను కలిసి సమావేశం అయ్యారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూర్ చేయడం హర్షణీయం అన్నారు.

దౌల్తాబాద్ యువత పోరాట కృషితో పాలకుల్లో చలనం

దౌల్తాబాద్, జులై 31 ప్రభాతవార్తః

ఎన్నో ఏళ్లుగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం యువత పోరాట ఫలితంగానే కళాశాల మంజూర్ కోసం పాలకుల్లో చలనం ఏర్పడిందని బీసీ సంఘం నాయకులు పులింధర్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దానికిపైగా ఎంతో మంది విద్యార్థులు ఎన్నో అవమానాలు, మరెన్నో మాటలు, ఎన్నో ఆలోచనలు, ఉద్యమ కేసులు, పత్రిక మీడియా సోదరులు ఎందరో ఈ ఉద్యమంలో భాగస్వాములు అయ్యారని తెలిపారు. కళాశాలలో తరగతులు ప్రారంభిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం

ఇబ్రహీంపట్నం,జులై 31, ప్రభాతవార్త: మంచాల మండల ఆరుట్ల గ్రామానికి చెందిన పలువురు దాతలు తమ గ్రామంలో సిసి కెమరాలు ఏర్పటు చేయడానికి సోమవారం సిఐ కాశివిశ్వనాథ్‌కు విరాళాన్ని అందజేశారు.ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిటిసి చీరాల రమేష్,ఎస్ఐ రవి నాయక్‌ల ప్రోద్బలంతో అదే గ్రామానికి చెందిన సికిందర్ రెడ్డి రూ.50వేలు, బెంద్యాల వెంకటేశ్వర్లు రూ.50వేలు,రావుల జంగయ్య రూ.50వేలు విరాళాన్ని అందజేశారు.గ్రామంలో సుమారు 30 కెమరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.దాతలు తమ గ్రామంలో సిసి కెమరాలు ఏర్పాటు చేయడానికి ముందకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా కోరారు.

సిసి కెమరాల ఏర్పాటుకు విరాళాన్ని అందజేస్తున్న ఆరుట్ల గ్రామస్తులు

దమ్మాయిగూడ మున్సిపాలటీ రూ.5 కోట్లతో అభివృద్ధి

దమ్మాయిగూడ మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

కీసర,జులై31,ప్రభాతవార్తః

దమ్మాయిగూడ మున్సిపాలిటీని రూపాయలు 5 కోట్లతో అభివృద్ధి చేయడానికి తీర్మానం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాదారణ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దమ్మాయిగూడ మెయిన్ రోడ్ బిటి ప్యాచ్ వర్కులు చేయుటకు 10 లక్షలు,ఎన్నికల నిర్వహణ అవసరాల నిమిత్తం ఇంజనీరింగ్ సెక్షన్ అవసరాల నిమిత్తం రెండు ల్యాప్‌టాప్‌లు కొనుగోలుకు 1 లక్ష 50 వేలు,పారిశుద్ధ్య నిర్వహణ అవసరాల కొరకు పారిశుద్ధ్య సామాగ్రి కొనుగోలు చేయుటకు 3 లక్షల 17 వేల 6 వందలు,దోమల నివారణ కొరకు స్ప్రేయింగ్ మిషన్లు కొనుగోలుకు 60 వేలు ఖర్చు చేయుటకు మున్సిపల్ నిధులు,ల్యాండ్ పుల్లింగ్ నిధుల ద్వారా పరిధిలో 5 కోట్లతో అభివృద్ధి పనులకు పలు తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి,సంపనబోలు స్వప్న హరిగౌడ్,గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదిగిరిగౌడ్,వసుపతి రమేష్‌గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం,వడియాల రజిని,షేక్ షాదుల్లా,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్,నాయకులు మోర నరహరిరెడ్డి,మహ్మద్ ఖాజామియా, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న స్థానిక నేతలు.

షాద్‌నగర్, జూలై 31, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషాన్‌రెడ్డికి షాద్‌నగర్ వద్ద స్థానిక బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం మహబూబ్‌నగర్‌లో జరిగే బీజేపీ మహా ర్యాలీకి హైదరాబాద్ నుంచి బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషాన్‌రెడ్డికి షాద్‌నగర్‌లో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు డికె అరుణ, స్థానిక నేతలు విజయ్‌కుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు కిషాన్‌రెడ్డిని, మాజీ మంత్రి డికె అరుణలను శాలువలతో ఘనంగ సత్కరించారు. అనంతరం వారి వెంటనే మహబూబ్‌నగర్ మహా ర్యాలీకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దేపల్లి ఆశోక్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడిడ, వంశీకృష్ణ, మల్చరం మురళీ, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి,, కిషోర్‌రెడ్డి, శివకృష్ణ, శంకర్‌నాయక్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలిగియుండాలి : ఆర్ఐ రాజురెడ్డి

మాట్లాడుతున్న ఆర్ఐ రాజురెడ్డి

పెద్దేముల్, జులై 31, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలిగియుండాలని ఆర్ఐ రాజురెడ్డి అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రుక్మిణమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడుతూ గ